# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 30 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం




## గిద్దె గళం ఆధ్వర్యంలో గద్దర్ పురస్కార అవార్డ్స్

### కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : రామంచ భరత్

**జమ్మికుంట ఆగస్టు 29 (నినాదం న్యూస్)**

గిద్దె గళం ఆధ్వర్యంలో గద్దర్ పురస్కార అవార్డ్స్ మహోత్సవానికి తెలంగాణ నలుమూలల నుండి కవులు కళాకారులు రచయితలు మేధావులు ప్రజా సంఘాల ఉద్యమ నాయకులకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ద్రావిడ సాహిత్య సంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ కోరారు. ప్రజా యుద్ధనౌక కామ్రేడ్ విట్టల్ రావు ( గద్దర్ ) ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని ఆగస్టు 30 నాడు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలో ప్రజా గాయకుడు గిద్దె రామ నరసయ్య ఆధ్వర్యంలో గిద్దె గళం గద్దర్ అవార్డ్స్ పేరుతో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రాష్ట్రంలో ఉన్నటువంటి కవులు కళాకారులు మేధావులకు గద్దర్ పురస్కార అవార్డులను ప్రధానం చేసి ఘనంగా సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రామంచ భారత్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో సినిమా ఇండస్ట్రీలో ఇచ్చినటువంటి నంది అవార్డ్స్ కు బదులుగా గద్దర్ పురస్కార అవార్డును ఇస్తామని సంచలన ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సినీ పరిశ్రమలో గద్దర్ పురస్కార అవార్డును వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మానవకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, తెలంగాణ హమాలీ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ సామ్రాజ్యం, ప్రముఖ చిత్రకారుడు డప్పు వరల్డ్ గిన్నిస్ రికార్డు అవార్డు గ్రహీత అంబాల ప్రభు, మహిపాల్ యాదవ్ ప్రముఖ గాయకులు రొంటాల మొగిలి, ప్రముఖ డప్పు వాయిద్య కరుడు జీడి సుధాకర్, శీను రేపు మోహన్ , ఈదునూరు లక్ష్మణ్ డాక్టర్ తిరుపతి, పోతారపు అశోక్ అంబాల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీ పరార్... పోలీసులకు టెన్షన్...

**- ఎట్టకేలకు అదుపులోకి నిందితుడు...?**

**కోదాడ,ఆగస్టు 29 (నినాదం న్యూస్):**

కోర్టులో హాజరు పరిచేందుకు తీసుకువచ్చిన ఖైదీ పరారైన సంఘటన కోదాడ పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. హుజూర్నగర్ పట్టణానికి చెందిన మామిడి గోపి అనే నిందితుడు పలు దొంగతనాల కేసులో ఖమ్మం పోలీస్ స్టేషన్లో అరెస్టు అయ్యాడు. ఈ క్రమములోనే కోదాడ పట్టణానికి సంబంధించి ఓ దొంగతనం కేసు విచారణలో భాగంగా నిందితుడిని ఖమ్మం జిల్లా జైలు నుండి కోదాడ కోర్టుకు తీసుకువచ్చారు. సదరునా నిందితుడు పోలీసులకు కళ్ళు కప్పి పరారైనట్లుగా సమాచారం. ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లుగా తెలుస్తుంది.



## జాతరకు పోటెత్తిన భక్తులు

**భీమదేవరపల్లి ఆగస్టు 29(నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో కొండల మధ్య ఓ రాతి సొరంగంలో వెలసిన లక్కాకులమ్మను దర్శించుకునేందుకు గురువారం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసంలో మూడు రోజులపాటు ప్రత్యేక జాతర నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ. కోరిన కోర్కెలను తీరుస్తూ సంతాన భాగ్యం కలగజేసే అమ్మవారిగా విరాజిల్లుతున్నారు.

అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక గౌవ్ షే బాబా దర్గా వద్ద ముస్లింలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఈ దర్గాను భక్తులు దర్శించుకుంటారు.

గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఈ దేవాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించి ప్రత్యేక నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

## అనైతిక చెడులతో నేటి సమాజం

### మద్యపానం అనేక చెడులకు మూలం

### జమాత్-ఇ-ఇస్లామీ హింద్

**కరీంనగర్, ఆగస్టు 29(నినాదం న్యూస్ )**

మన సమాజం ప్రస్తుతం అనైతిక సామాజిక చెడులతో బాధపడుతోంది, అవిమద్యపానం, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, వడ్డీవ్యాపారం, సైబర్నేరాలపెరుగుదల, రోజు వారీ జీవితంలో వృధాఖర్చులు, మహిళల వేదింపు అత్యాచారం, హత్య, వరకట్నశాపం, ఆత్మహత్య వంటి అనేక నైతిక సామాజిక దురాచారాలతో బాధపడుతుంది. మద్యపానం తరచుగా అనేక చెడులకు మూలంగా పరిగణించ బడుతుందని జమాత్ ఇత్ ఇస్లామీ హింద్ నేతలు అన్నారు. గురువారం వారు ఓ కార్యక్రమంలో మాట్లాడారు. 'అసంఖ్యాకఇండ్లు కుటుంబాల నాశనానికి దారితీస్తుంది. మాదక ద్రవ్యాలవ్యసనం తాత్కలిక సుఖంపొందడానికి తప్పు దారిలో చేసిన ప్రయత్నంగా ప్రారంభమవుతుంది కానీ




చివరికి ఒకవ్యక్తి యొక్క పూర్తినా శనం విధ్వంసానికి దారితీస్తుంది. సైబర్క్రైమ్ నేటిబాల్యం, నవయువత, చిన్నపెద్దఅందరూ, ఇంటర్నెట్, మొబైల్, పలుసోషల్మీడియాద్వారాఅశ్లీలం, వ్యభిచారం, మహిళలపై అత్యాచారాలు, ఆర్థిక మోసాలు మొదలగువి వివిధ నేరాల గురౌతున్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడనేరస్థులుఒక వ్యక్తి యొక్క మొబైల్పరికరంనుండి సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని సంగ్రహించడం ద్వారా బ్యాంకుల నుండి లక్షలాది రూపాయలను దొంగిలిస్తారు, ఇది ఆర్థిక నష్టాని కలిగిస్తుంది. వడ్డీ అతి త్వరలో ధనవంతులు కావాలని దురాశ. దిగువ మధ్య తరగతి ప్రజల అవసరాలను -మిగతా 3లో

## మల్కాజ్గిరి, మేడ్చల్ కలెక్టరేట్లో ఏసీబీ సోదాలు

**ఆల్వాల్, ఆగస్టు 29 (నినాదం న్యూస్) :**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లోని కో ఆపరేట్ డిపార్ట్మెంట్ లో ఏసీబీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్గా విధులు నిర్వహిస్తున్న బి.శ్రీనివాస్ రాజు రూ.1 లక్ష లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డాడు. దీంతో జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం లోని జిల్లా సహకార అధికారి కార్యాలయానికి అతడిని తరలించి తనిఖీలు నిర్వహిస్తున్నారు.




# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన వేడుకలు

## కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యలయంలో గురువారం గణేష్ నిమజ్జనం ఏర్పాటుపై జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్ ఐఏఎస్ కూకట్పల్లి జోన్ అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిల్ పరిధిలో చెరువుల వద్ద వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ హిందువుల పవిత్ర పండుగ వినాయక చవితి, నవరాత్రి, ఉత్సవాలు నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పోలీసులు, రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్, ట్రాఫిక్, మెడికల్, మున్సిపల్ అన్నీ ప్రభుత్వ శాఖలు అధిరారులు, కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నరసింహ, కుత్బుల్లాపూర్ తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు, ఎస్ ఇ చిన్నారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన విజయ్ రాథోడ్



**మహేశ్వరం, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**
అమనగల్లు మండలంలోని శంకర్ కొండ తాండ గ్రామపంచాయతీకి చెందిన నేనావత్ రాంగి -రవి నాయక్ కుమారుడు సిద్దు రిసెప్షన్ వేడుకలకు కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం శంకర్ కొండ తాండలో జరిగిన కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోజాను నాయక్, సందీప్ నాయక్,శారదా, దేవి, బమని తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మహేశ్వరం, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**


ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని తలకొండపల్లి జడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో హైదరాబాద్ కామినేని ఆసుపత్రి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ నేతృత్వంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరాన్ని చేపట్టారు. ఉచిత వైద్య సేవలు సౌజన్య తో చీపునుంతల గ్రామాలలో ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో వైద్యాధికారులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంల 216 మంది స్థానిక ప్రజలు కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించి తదితర, వైద్య జలుబు దగ్గు గొంతు, డెంగు మలేరియా, నొప్పి వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన రోగాలకు బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, సీజన్ వ్యాధుల గ్రామలలో వ్యాపిస్తున్నాయని, ఆరికట్టేందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆదేశాల మేరకు పిలుపుమేరకు సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగానే వలస ప్రజలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎర్ర సువర్ణ జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్ర నరోత్తం రెడ్డి, బత్తుల బాల కుమార్ గౌడ్, బ్రహ్మాచారి, శేఖర్, తిరుపతి రెడ్డి, మధు, మల్లేష్, పర్వతాలు యాదవ్, యాదిలాల్, తుమ్మలకుంట మాజీ లక్ష్మణ్ నాయక్, దేవుల నాయక్, పాండు నాయక్, పవన్, సాయినాథ్, కృష్ణ, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఏఎన్ఎం ఆశా వర్కర్లు, వైద్య అధికారుల సిబ్బంది, పెద్దలు, నాయకులు, అభిమానులు, యువకులు, వైద్య సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ గ్రామ బోనాల ఉత్సవ కమిటీకి అభినందనలు



**మహేశ్వరం, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**
కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం దగ్గర మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ్మా రెడ్డి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నాలుగు రోజులపాటు జరిగిన బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులకు,వివిధ కుల సంఘాల పెద్దలకు శుభాకాంక్షలు,కృతజ్ఞతలు తెలియజేశారు. ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అన్నారు. తెలంగాణ బోనాలు మన సంస్కృతికి, సంప్రదాయానికి ప్రతీకలని తెలిపారు. గ్రామంలో అంగరంగ వైభవంగా నాలుగు రోజులపాటు జరిగిన బోనాల పండుగ సందర్భంగా పారిశుధ్య నిర్వహణలో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించిన గ్రామపంచాయతీ సిబ్బందికి, వివిధ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో కన్నుల పండుగగా జరిగిన పోతురాజుల విన్యాసాలు, కళాకారుల నృత్య ప్రదర్శనలు అలరించాయని అన్నారు. బోనాల మహోత్సవాలకు సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యం సభ్యులు చెగురి రాములు,మాలె మల్లేష్ గౌడ్, పాలాది ఆంజనేయులు, హనుమా నాయక్, మూడ బాలయ్య,నరేందర్ రెడ్డి,గుద్దేటి వెంకటేష్,లాయక్ అలీ, కేశని యాదయ్య, కందికంటి వెంకటయ్య గౌడ్,సిలివెరు కృష్ణయ్య,కానుగుల నర్సింహ్మ ,మూడ అశోక్,బోసు వెంకటేశ్, శ్రీశైలం వరికుప్పల రాజు, గురిగళ్ళ చంద్రయ్య,గూడెపు జంగయ్య, గుద రాములు, సిలువేరు కృష్ణయ్య, పాండు, బోసు రవి,అర్చకులు శ్రీమన్నారాయణ,అశోక్ రెడ్డి, సిరిగిరి రవి,వెంకటేశ్, శ్రీనివాస్, శివ, శేఖర్,గణేష్ నాయక్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయి

## టివిఆర్ విద్యాసంస్థల చైర్మన్ కోటిరెడ్డి
## బిపిఎస్ ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్,వెంకటేశ్వర నగర్లోని బిపిఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో గురువారం పాఠశాల చైర్మన్ టివి కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో పాఠశాల శారీరక విద్య ఉపాధ్యాయులు (పిఇటి) సంధ్య, ప్రేమ్ కుమార్ విద్యార్థులకు క్యారం, చెస్, బాల్ పాసింగ్, రింగ్స్ బ్యాలెన్సింగ్, మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్ వంటి వివిధ విభాగాలకు సంబంధించిన క్రీడా పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా టివిఆర్ విద్యాసంస్థల చైర్మన్ కోటిరెడ్డి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం వుండాలంటే క్రీడలు ఎంతో దోహదపడతాయని వివరించారు.





# ఇంజనీరింగ్ కళాశాలలో నేడు స్పాట్ అడ్మిషన్లు

**-ప్రిన్సిపాల్ మెరుగు శ్రీనివాసులు**

**కొడంగల్ ఆగస్టు 29 (నినాదం న్యూస్)**
కొస్గి పట్టణంలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రోజు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ మెరుగు శ్రీనివాసులు ఓ్రపకటనలో తెలిపారు.

సిఎస్ ఈ, సిఎస్ ఈ(ఎఐఎంఎల్),సిఎస్ ఈ (డాటా సైన్స్)లలో పరిమిత సీట్లు కలవని ఆసక్తి గలవారు శుక్రవారం ఉదయం 9.00గంటల వరకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లు,కుల ధృవీకరణ సర్టిఫికెట్, లు తీసుకుని కళాశాల కు రావాలన్నారు. ఎంసెట్ పరీక్ష రాసి సీటు రానివారు, ఎంసెట్ పరీక్ష రాయని వారు సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్పాట్ అడ్మిషన్ పొందేవారు ట్యూషన్ ఫీజు 50,100రూపాయలు, అడ్మిషన్ ఫీజు 5500రూపాయలు, కౌన్సెలింగ్ ఫీజు 2300రూపాయలు చెల్లించ వలెనని ఆయన అన్నారు.

# అబ్బురపరచిన జానపద కళారూపాలు



కొడంగల్ ఆగస్టు 29 (నినాదం న్యూస్)
కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి పట్టణ కేంద్రం ఏబికె ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జానపద కళాకారుల జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని జానపద కళాకారులు తమ ప్రదర్శన నిరూపించుకోడానికీ ఉత్సాహంగా తమ వేషాధారణలతో, సంగీత పరికరాలతో ముస్తాబయ్యి వచ్చారు. కోస్గి పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఎబికే ఫంక్షన్ హాల్ వరకు డప్పు, డోలు, బోనాలతో ర్యాలీగా వెళ్ళి, వేదికపై తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకు న్నారు. వీధినాటకం ప్రదర్శన, తోలు బొమ్మల ఆటలు, కోలాటం,బండగ జంగం వారి కథాగానం,అడుగుల భజనలు వంటి అనేక జానపద కళలు కనుమరుగవుతున్నవి నేడు కళ్ళకు కట్టినట్లుగా చూపడంతో ,మళ్ళీ జానపద కళలకు పూర్వ వైభవం రానున్నదా అన్నట్లుగా ప్రేక్షకులు భావిస్తున్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కళాకారులకు ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన,తెలంగాణ సాంస్కృతిక కళ రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను గుర్తించి నెలనెలా గౌరవ వేతనం అందించాలని,ఆర్టీసీ బస్సు ప్రయాణంలో రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. నారాయణ పేట జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి రషీద్, జానపద కళాకారుల సంఘం నారాయణ పేట జిల్లా అధ్యక్షుడు పోతిరెడ్డిపల్లి సాయిలు, వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణయ్య,అంజిలప్ప, శకనప్ప, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి శ్రీనివాస్, ప్రసన్న, నారాయణ పేట డిపిఆర్వో తదితరులు పాల్గొన్నారు.

# సభ్యులకు ఇబ్బంది కలిగిస్తే శాశ్వత తొలగింపే..

## నినాదంతో ఐకెపి ఎపిడి నూరుద్దీన్



కారేపల్లి, ఆగస్టు 29 (నినాదం న్యూస్):
స్వయం సహాయక సంఘంలో సభ్యులుగా ఉన్న వారిని ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే వారిని విధులనుండి శాశ్వతంగా తొలగిస్తామని ఏపీడీ నూరుద్దీన్ హెచ్చరించారు. నినాదం పత్రికతో ఏపీడీ బుధవారం మాట్లాడారు. కారేపల్లి మండలంలో ఐకెపి సీసీలు, వివోఏల వ్యవహారంపై నినాదం వరుస కథనాలు ఇచ్చిన వివరాలపై ఏపీడీ చర్చించారు. సంఘ సభ్యులకు రుణాలు ఇచ్చే సమయంలో వారి నుండి ఒక్క రూపాయి కూడా స్వలాభం కోసం అడిగిన కఠిన చర్యలు తప్పవని, అంతేకాక అడిగిన వారి పనితీరు గతం నుండి రికార్డుల ఆధారంగా తీస్తామని వెనివెంటనే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**రుణాల సమయంలో రూపాయి కూడా ఇవ్వద్దు**

స్వయం సహాయక గ్రూపుల్లో ఉన్న ఏ ఒక్కరు కూడా కొత్త రుణాలు తీసుకునే సమయంలో ఎవరికి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఐకెపి సంస్థలో ఉన్న ఉద్యోగులు సభ్యులను వేధించడం, రుణాలు ఇప్పించే సమయంలో పైసలు అడగడం వంటివి చేయకూడదని అన్నారు. నగదు అడిగినట్లు ఏ ఒక్కరు ఆధారాలు చూపించిన రికవరీలు చేయడంతో పాటుగా కేసులపర్వం కూడా ఉంటుందని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జోనల్ మలేరియా ఆఫీసర్



మునగాల,ఆగస్టు 29 (నినాదం న్యూస్):
మునగాల మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జోనల్ మలేరియా ఆఫీసర్ విజయకుమార్ సందర్శించి రేపాల ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైరల్ ఫీవర్ పీడితులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం వీధుల్లోని పారిశుద్ధ్యని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుత వర్షాకాలం వల్ల సీజనల్ వ్యాధుల ప్రజలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమలు కొట్టకుండా దోమతెరలు వాడాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకుంటూ, దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. వైరల్ ఫీవర్ ల గురించి ప్రజలలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తు, ప్రజలలో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన ఏర్పడుస్తున్నట్లు, కీటక జనిత వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందువల్ల అన్ని శాఖల సమన్వయంతో పారిశుధ్యం మెరుగు కొరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో , మండల స్థాయిలో , గ్రామస్థాయిలో ఉన్న అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మోతిలాల్ ,సబ్ యూనిట్ ఆఫీసర్ సముద్రాల సురేందర్, రాజుపల్లె దవఖాన వైద్యాధికారి వైష్ణవి,ఎంపీ ఓ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి కీటక జనిత నివారణ నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ ఏఎన్ఎం లు సుచరిత మమత ,ఆశా కార్యకర్తలు కలమ్మ, మయూరి తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి

**- నూతన టీ పాయింట్‌ను ప్రారంభించిన పామేన భీమ్ భరత్**



చేవెళ్ల ఆగస్టు 29( నినాదం న్యూస్):
యువత స్వయంకృషితో ఎదుగుతూ ఆర్థిక రంగాలలో రాణించాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్ అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలం దొంతన్ పల్లి ఐబిఎస్ కాలేజ్ ఆవరణంలో ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన నక్క వెంకటేష్, దయానంద్ బ్రదర్స్ నూతన మిస్టర్ టి పాయింటు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా టీ పాయింట్ ను ప్రారంభించిన నక్క వెంకటేష్ దయానంద బ్రదర్స్ కు శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి నేర్చుకుని, ఆర్థిక రంగాల్లో ముందుకెళ్లాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన నక్క వెంకటేష్ గోపులారం కి నర్సనోళ్ల జయంత్ , సురేందర్, కుమార్, రవి, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట



అల్వాల్, ఆగస్టు 29 (నినాదం న్యూస్)
అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనివచ్చు బొల్లారం డివిజన్ కృష్ణానగర్లో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం రెండవ రోజు పండుగగా జరిగింది. ప్రాతఃకాల పూజలు ప్రత్యేక హోమాలు దాన్యాదివాస పుష్పాదివాస నిర్వహించిన పి రాజేశ్వర శర్మ, మురళి పంతులు, గిరీష్ శర్మ ,వేణు కుమార్ శర్మ, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు రాజేష్, రమణి, సాహిత్ రూ పిక జయరామ్ యాదవ్, శాలిని, శంకరమ్మ, అరవిందు కుమార్, పాల్గొన్నారు.

## అనైతిక చెడులతో నేటి సమాజం

(మొదటి పేజీ తరువాయి..)

అందగా పెట్టుకొని అధిక వడ్డీ రుణాల ద్వారా పేద మధ్య తరగతి వ్యక్తులను జీవితాన్ని నాశనం చేస్తుంది. ఈ వడ్డీ రుణాల బాధితుల్లో ఎక్కువ మందిరైతులు, కార్మికులు, గురౌతున్నారు. చెడు నిర్మూలన ఉద్యమం ఆగస్టు30 సెప్టెంబర్13, కార్యక్రమ వివరాలు ఉలమా మీట్,సోషల్ మీడియా,స్కూల్ సందర్శన,ఎన్జిఓ మీట్,ప్రభుత్వ అధికారులతో మీట్,వ్యాస రచన పోటీలు,టీ పార్టీలు,బైక్ ర్యాలీ,సైబర్ క్రైమ్ సెప్టెంబర్ 8 ఆదివారం నిర్వహిస్తమాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోహైబ్ అహ్మద్ ఖాన్,మోహమ్మద్ అజరుద్దీన్ ఖాన్, మోహమ్మద్ ఖైర్ ఉద్దీన్, మోహమ్మద్ అలీ సబీర్,మోహమ్మద్ నహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారికి ఘనంగా వీడ్కోలు

సిర్పూర్, జూలై 29(నినాదం న్యూస్)
సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండల వ్యవసాయ అధికారిగా పని చేసి బదిలీపై వెళ్తున్న పాలకుర్తి రాజేష్ కు బుధవారం రాత్రి డీలర్లు ఘనంగా వీడ్కోలు పలికారు. శాలువులు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. వ్యవసాయ అధికారి రాజేష్ గత పదమూడేళ్ళుగా బాధ్యతలు నిర్వహించి బదిలీ కావడం బాధాకరంగా ఉందని పలువురు డీలర్లు పేర్కొన్నారు. తాను వ్యవసాయ అధికారిగా ఉన్నప్పటికీ అందరితో సఖ్యతగా ఉండి పనులు చేపించేవారని, తెలియని వారికి తెలియచెప్పేవారని, ఎందరో యువకులకు డీలర్ షిప్ లైసెన్సులు ఇప్పించి జీవనోపాధి చూపించారని ఆయన సేవలను పలువురు డీలర్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు మహేష్, అల్లి తిరుపతి, వ్యాపారులు బొజ్జల వెంకన్న, ఎల్ల ఎంకన్న, సిద్దన్న, విజయ్ కుమార్, అంకమ్ రావు, కోటేష్, మల్లేష్, మౌనిష్, విజయ్, నాగభూషణం పాల్గొన్నారు.



# ప్రపంచ శాంతికోసమే 50రోజుల ఉపవాస రోజులు

**- పాస్టర్ ప్రవీణ్,సిస్టర్ షారోన్**

బెల్లంపల్లి ఆగస్టు 29 (నినాదం న్యూస్)
ప్రపంచ శాంతి కోరుతు ప్రజల క్షేమాన్ని ఆకాంక్షిస్తు 50రోజుల ఉపవాస ప్రార్ధనలు చేపట్టినట్లు కల్వరీ మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్,సిస్టర్ షారోన్‌లు తెలిపారు. గురువారం బెల్లంపల్లి మండలం సోమగూడెం కల్వరీ మినిస్ట్రీస్ చర్చిలో 50రోజుల ఉపవాస ప్రార్ధనలను పాస్టర్ ప్రవీణ్ శాంతి పావురాలు ఎగుర వేసి ప్రార్ధనలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉపవాస ప్రార్ధనల ద్వారా ఏసుక్రీస్తు తన శిష్యులకు ప్రపంచానికి ఎంతో మేలు చేశారని తెలిపారు. 50రోజుల ఉపవాస ప్రార్ధనల్లో క్రైస్తవులు దేశాభివృద్ధి,దేశంలో జరుగుతున్న ఆటుపోట్లను నివారించేందుకు ఈ ప్రార్ధనలు దోహదపడతాయని తెలిపారు. ప్రార్ధనలకు దేశంలోని మహారాష్ట్ర,తెలంగాణ,కర్ణాటక,ఒరిస్సా,ఛత్తీస్‌గడ్, క్రైస్తవులు హాజరయ్యారు.





# వివాహ వేడుకకు హాజరైన మాజీ ఉపముఖ్యమంత్రి

**భీమదేవరపల్లి ఆగస్టు 29(నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో గురువారం జరిగిన ఎర్రోళ్ల కళ్యాణ్, దివ్య ల వివాహ వేడుకకు మాజీ ఉపముఖ్యమంత్రి తాడికొండ రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, పొన్నాల వినోద్ కుమార్, వేముల జగదీష్ పాల్గొన్నారు.

# మునగాల సాగర్ కాలవలో వ్యక్తి గల్లంతు

**మునగాల,ఆగస్టు 29 (నినాదం న్యూస్):**




మునగాల గ్రామ శివారులో ఉన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువలో గురువారం సాయంత్రం ఒక వ్యక్తి గల్లంతైన సంఘటన చోటుచేసుకుంది. ప్రమాద స్థలంలో ఉన్న స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.... హోండా యాక్టివా టీఎస్ 29 పి 1407 పై సాగర్ ఎడమ కాలవ సమీపంలో కొచ్చి బండికి స్టాండేసి చెప్పులు దానిపై పెట్టి... స్నానం చేసే ప్రయత్నంలో కాలువలోకి దూకాడు... కొంతసేపు ఈత కొట్టి... తర్వాత మునిగిపోయి అదృశ్యమయ్యాడు. సదరు వ్యక్తి మద్యం సేవించి ఉన్నట్లు స్థానికులు భావిస్తు న్నారు. ఇతడు వినియోగించిన బండి గొట్టిముక్కుల సరస్వతి పేరున రిజిస్టర్ అయి ఉన్నది. వాహనం డూమ్ పైన అవంతిక, తన్విక వెనకాల గోపాల్ రెడ్డి, సరస్వతి అనే పేర్లతో రేడియం స్టిక్కర్లు ఉన్నాయి. గల్లంతయిన యువకుడు యొక్క ఆచూకీ, చిరునామా ప్రస్తుతానికి తెలియలేదు. ఆ వ్యక్తి స్నానం కోసం దిగాడా, ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి కాలవలోకి దూకాడా.... అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఫాగింగ్ కార్యక్రమాల ఆకస్మిక తనిఖీ

**అల్వాల్, ఆగస్టు29 (నినాదం న్యూస్):**

దోమల నివారణ చర్యలు షెడ్యూల్ ప్రకారం చేపడుతున్నదా లేదా అని గురువారం సాయంత్రం ఆకస్మాక తనకి నిర్వహించినడిప్యూటీ కమిషనర్ శ్రీ. శ్రీనివాస్ రెడ్డి అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్ డివిజన్ టెంపుల్ అల్వాల్ శ్రీ సాయి నగర్ కాలనీలలో దోమల నివారణ కోసం చేయు ఫాగింగ్ కార్యకలాపాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ప్రతిరోజు షెడ్యూల్ ప్రకారము సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీలలో నెలకు రెండుసార్లు ఫాగింగ్ కార్యకలాపాలు చేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఫాగింగ్ చేసిన ప్రతి కాలనీ ప్రెసిడెంట్లు . ప్రజల వద్ద కూడా సంతకాలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫాగింగ్ సూపర్వైజర్ వేలు, సిబ్బంది పాల్గొన్నారు.



# కలకోవ క్రియాశీలక బి.ఆర్.ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

**- చేరికలపై గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల్లో అసంతృప్తి**
**- క్రియాశీల కాంగ్రెస్ కార్యకర్తల మనోవేదనను పట్టించుకునేవారు కరువయ్యారంట...!**

**మునగాల,ఆగస్టు 29 (నినాదం న్యూస్)**



మునగాల మండల పరిధిలో ఉన్న నాయకుల రాజకీయాలు పార్టీ కోసం క్రియాశీల కార్యకర్తల... మనోవేదనకు కారణం అవుతున్నాయి. గతంలో అధికార బిఆర్ఎస్ పార్టీలో కొనసాగి.. అధికారం కోల్పోగానే ఆ పార్టీని గాలికి వదిలేసి... కార్యకర్తలని మరచిపోయి.... తిరిగి తెలిగ్గా జెండాలు మార్చేస్తున్నారు.... కేవలం అధికారం కోసం జెండాలు మారుస్తున్న ఇటువంటి నాయకులపై క్రియాశీల ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు, అధికార పార్టీ కార్యకర్తలు.... ఆసహనాన్ని వ్యక్తపరుస్తూ... ఏమీ చేయలేక.... మదన పడుతున్నామని ఇరు పార్టీల కార్యకర్తలు తెలియజేశారు. ఇదే రీతిలో గురువారం కలకోవ గ్రామంలో మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత, ఆమె భర్త వీరబాబు, ఎంపీటీసీ సభ్యురాలు భవాని ఆమె భర్త నరసింహారావు కోదాడ ఎమ్మెల్యే నలమాధ పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ జెండాని కప్పుకున్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కోసం, పార్టీ అభ్యర్థుల కోసం ఎన్నికల సమయంలో శ్రమ పడుతున్న మాలాంటి కార్యకర్తలకి కనీసం సమాచారం ఇవ్వకుండా, గ్రామంలో సమాచార సేకరణ చేయకుండా ఈ విధంగా చేర్చుకోవడం చాలా బాధాకరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ ఆవేదనలను వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కలకోవ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ ల పతుల చేరికా కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఎలక నరేందర్ రెడ్డి, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, వేనేపల్లి వీరబాబు, పనస విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల ఆక్రమణలు అరికట్టాలి

**- తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన బీఎస్పీ మండల అధ్యక్షుడు**

**భీమదేవరపల్లి ఆగస్టు 29 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర శివారులో వేములకుంట చెరువును అన్యక్రాంతం కాకుండా కాపాడాలని గురువారం రోజు భీమదేవరపల్లి బీఎస్పీ మండల అధ్యక్షుడు బుసుమల్ల రాజు తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ నాయకుడు మాట్లాడుతూ,సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు గత కొంతకాలంగా ప్రైవేట్ వ్యక్తి ఆక్రమించుకొని దాని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి చెరువులోకి వర్షపు నీరు రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలోని రైతులు పశువులకు నీరు పెట్టుకుని లేకుండా ఇతర అవసరాలకు వాడుకునే ప్రైవేట్ వ్యక్తులు కబ్జాలు చేస్తుంటే ఇన్నాళ్లుగా ఏం చేస్తున్నారని అన్నారు. చెరువులు కుంటలు, ప్రభుత్వ భూములపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుంటే, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గంలోని చెరువులు ఆక్రమణ గురవుతుంటే అధికార యంత్రాంగం నిద్రావస్తలో ఉండడం సిగ్గుచేటని అన్నారు. ఇర్రిగేషన్ అధికారులు ఇదే విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం.

# రుణమాఫీ కానీ రైతుల మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలి

**- భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్**

**కాటారం ఆగస్టు 29 నినాదం న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రుణమాఫీ కానీ రైతుల సమస్య పరిష్కారానికి మండల స్థాయిలో నియమించిన నోడల్ అధికారులను సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ తెలిపారు. రైతు కుటుంబాల నిర్ధారణ కొరకు జిల్లాలో ఉన్న 36 బ్యాంక్ బ్రాంచిలలో 4190 మంది రైతులు ఒంటరిగా ఉన్నారని, వీరి కుటుంబ వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించడం కొరకు ఆయా గ్రామాల్లో షెడ్యూలు ప్రకారం వ్యవసాయ అధికారులు మీ గ్రామాలను సందర్శిస్తారని తెలిపారు. కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

**మండల వ్యవసాయ అధికారుల వివరాలు**

భూపాలపల్లికి సతీశ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి 7288894772,
కాటారంకు సరిత వ్యవసాయ విస్తరణ అధికారి 9491470229,
మహా ముతారం, శివకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి 9381482448.
మండల స్థాయిలో నియమించిన నోడల్ అధికారులను సంప్రదించాలి

**ఇతర సమస్యలు :** మీ ఖాతా రుణ మాఫీ జాబితాలో కనిపించక పోయినా, కుటుంబంలో యజమాని లేదా యజమానురాలు లేకపోయినా, చనిపోయిన కేసులు ఉన్న మీ వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి వ్రాత పూర్వకంగా తెలియచేయాలని భూపాల్ పల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ తెలిపారు.

# అమ్మ పేరుతో మొక్కలు నాటాలి

**- మాతృ వనం ఏర్పాటు కు 80కోట్ల మొక్కలు**

**జమ్మికుంట, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**

జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు గురువారం 80 మామిడి మొక్కలు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్ రావు, ఉద్యాన శాస్త్రవేత్త జి వేణు గోపాల్ తో పాటు కెవికె శాస్త్రవేత్తలు పాలీటెక్నిక్ కళాశాల విద్యార్థులు నాటారు. ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్తలు మాట్లాడుతూ జూన్ 5న భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటాలని,దీనితో జీవవైవిధ్యాన్ని కాపాడే లక్ష్యంతో నీరు నేల సంరక్షణ ధ్యేయంగా దేశంలో 80 కోట్ల మొక్కలు నాటాలని తెలుపగ, సెప్టెంబర్ 20 లోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ "మాతృ వనం "పేరుతో ఢిల్లీ లో భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ నందు గల ఒక ఎకరంలో మొక్కలు నాటారని అన్నారు.. దేశ వ్యాప్తంగా భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థల నందు నీరు నేల సంరక్షణ ధ్యేయంగా 80 వేల మొక్కల ముంబై దానా మండలి కింద పనిచేస్తున్న 800 వ్యవసాయ సంబందిత కార్యాలయాలలో గురువారం మొక్కలు నాటారని అన్నారు.. కేవికే ఆధ్వర్యం లో పనిచేస్తున్న రెండు రైతు సహకార సంఘాలు జమ్మికుంట, మానకొండూర్ లలో వివిధ రైతుల ఆధ్వర్యం లో 40 మొక్కలు నాటారని తెలిపారు.




# ఘనంగా సుదర్శన మహా యజ్ఞం ఆరంభం



**అల్వాల్, ఆగస్టు 29 (నినాదం న్యూస్)**

శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీలక్ష్మి సుదర్శన మహా యజ్ఞ ము నిర్వహించారు. లోక కళ్యాణం కోసం ,ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని స్వామివారిఆశీస్సులు ఉంటాయని ఆలయ కమిటీ తెలిపారు. గురువారం నుండి ఈ యాగం శనివారం వరకు కొనసాగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వంశపారంపర్య చైర్మన్ శ్రీ రాజా సంజయ్ గోపాల్ సైచర్ కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం తెలిపారు. ఈ మహా కృతవును యజ్ఞకులు విజయసారథి చేతుల మీదుగా కొనసాగుతుందన్నారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప ఉంటుందన్నారు. అర్చకులు రఘు పంతులు ,శ్రీనివాస్ పంతులు, వంశీ పంతులు సంఘ సేవకులు ,ఆలయ అభివృద్ధి సభ్యులు వెంకటరామిరెడ్డి శివరామకృష్ణ ,సురేందర్ రెడ్డి, రామచంద్ర రావు ఆలయ సిబ్బంది సురేందర్ ,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు .యాగంలో పాల్గొన్న వారికి అన్న ప్రసాద వితరణ జరిగింది.